| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : గిడుగు రాజేశ్వర రావు | | | సంగీతం | : కె. రామాచారి |

# 21. విరిసింది

ప ॥ విరిసిందొక ఎర్రగులాబి హేమంతంలో

భరతమాత వాకిట్లో పరిమళాలు చల్లి ॥ విరిసింది ॥

చ ॥1 తెల్లదొరల పాలనకిక కాలం చెల్లిందంటూ

చల్లగాలి తరగలలో మెల్లగ రేకులను విచ్చి ॥ విరిసింది ॥

చ ॥2 కల్లాకపటం ఎరుగని పిల్లల మనసులను తట్టి

చిరునవ్వులు చిందిస్తూ విరి తేనియలందిస్తూ ॥ విరిసింది ॥

చ ॥3 శాంతి పావురాలు ఎగిరి సందేశాలను చాట

తొలి వేకువ సందడిలో తళతళ చిలుకలు పాడా ॥ విరిసింది ॥